క్లుప్తంగా

గ్రామాల్లో ఇంటింటికీ మెరుగైన వైద్యం



సాధువారిపాలెంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కావ్యశ్రీ

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రతి ఇంటికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జరుగుమల్లి పీహెచ్‌సీ డాక్టర్ పి.కావ్యశ్రీ పేర్కొన్నారు. మండలంలోని సాధువారిపాలెం గ్రామంలో శుక్రవారం 112 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఏఎన్ఎం భారతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

జరుగుమల్లి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 15వ విడత సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. మండల పరిధిలో 830 ఉపాధి హామీ పథకం పనులకు రూ.7.27 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. సచివాలయం, రైతు భరోసా, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ సెంటర్, జగనన్న పాల వెల్లువ భవనాల కోసం రూ.2.65 కోట్లు, పండ్ల తోటల పెంపకానికి 21 మంది రైతులకు రూ.40 లక్షలు(తైవాన్ జామ, డ్రాగన్ ఫ్రూట్), జగనన్న గృహాలు 620 మంది నిర్మించుకోగా వారికి 90 పనిదినాలకు గాను రూ.కోటి, నీటి నిల్వ కుంటలు 200, పైడు కాలువలు 40, కుంటల పూడికతీత పనులు 90 చేపట్టారని, వీటి కోసం రూ.3 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. ఆయా పనులపై మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

వాల్మీకి విగ్రహావిష్కరణలో దద్దాల



ప్రత్యేక పూజల్లో డాక్టర్ దద్దాల నారాయణ

కనిగిరి రూరల్: పట్టణంలోని ఒకటవ వార్డులో జరిగిన వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ పూజల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వాల్మీకీ మహర్షి మహోన్నతుడని కొనియాడారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

పీసీపల్లి: తన పొలంలో అక్రమంగా చొరబడి జామాయిల్‌ను తీసుకెళ్లిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కందుకూరుకు చెందిన నిమ్మకాయల రామకృష్ణ సోమవారం ఎస్సై రమేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మెట్లవారిపాలెం గ్రామ సమీపంలో 1101/1, 1101/9 సర్వే నంబర్లలోని కోనంకి మురళి కృష్ణ, నక్కా పెదమాలకొండయ్యలకు చెందిన 17.15 ఎకరాల భూమిని కందుకూరుకు చెందిన నిమ్మకాయల రామకృష్ణ కౌలుకు తీసుకొని జామాయిల్ సాగు చేశాడు. వరుసగా రెండేళ్ల పాటు సాగు చేసి 2 సార్లు విక్రయించుకున్నాడు. మూడోసారి సాగు చేసిన జామాయిల్‌ను మెట్లవారిపాలెంకు చెందిన యర్రగుంట్ల బాలయ్య, రాగి పెదమాలకొండయ్య, చియాద్రి వెంకటరావు అక్రమంగా నరికి లారీకి లోడ్ చేస్తుండగా తాను అడ్డుకోవడంతో తనపై కత్తులతో దాడి చేసేందుకు ప్రయత్నించి బెదిరించారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని వారిపై చర్యలు తీసుకొని అక్రమంగా తీసుకెళ్లిన తనకు చెందిన జామాయిల్‌ను ఇప్పించాలని ఫిర్యాదు లో కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

150 మందికి నేత్ర వైద్య పరీక్షలు



టంగుటూరులో నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

టంగుటూరు: రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రావూరి వినీల 37వ జయంతి సందర్భంగా స్థానిక బ్రహంగారి గుడి ఆవరణంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా 78 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరిని ఆసుపత్రి బస్సులో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తరలించి, ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు రావూరి తిరుమల రాధాకృష్ణ, ఆస్పత్రి వైద్యులు రావూరి చంద్రశేఖర్, మురళీకృష్ణారెడ్డి, కావ్య సిబ్బంది రాజకుమార్, ఫౌండేషన్ సభ్యులు రావూరి రమేష్, గోపి సాయి కృష్ణ, బైసాని సుబ్బారావు, ప్రసాద్, సురేంద్ర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



పాత సింగరాయకొండ ఎస్సీ కాలనీలో ప్రజల సమస్యలు వింటున్న మంత్రి సురేష్



బాలిరెడ్డినగర్‌లో ప్రజల సమస్యలు నమోదు చేసుకుంటున్న మంత్రి

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్
- పాతసింగరాయకొండ, శానంపూడిలో ప్రజలతో మమేకం

సింగరాయకొండ(మర్రిపూడి): సమస్యలు లేని నియోజకవర్గంగా కొండపిని తీర్చిదిద్దడమే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండలంలోని పాతసింగరాయకొండ, శానంపూడి గ్రామాల్లో సోమవారం పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో భాగంగా మంత్రి సురేష్ స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. సింగరాయకొండ మండలానికి సంబంధించి ప్రధాన సాగు నీటి వనరైన పాలేరు-బిట్రగుంట స్కీమ్ సప్లయ్ చానల్‌ను 22 కిలోమీటర్ల పూడిక తీయించడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. సింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో రోడ్ల మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. సింగరాయకొండ ప్రధాన రహదారిని వేగంగా బాగు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. వేసవి దృష్ట్యా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మరమ్మతులకు గురైన బోర్లను బాగు చేయిస్తున్నానని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయిస్తున్నానని పేర్కొన్నారు. వీధిలైట్లు, విద్యుత్ స్తంభాల సమస్యలు తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తున్నానని తెలిపారు. మార్చి 5వ తేదీలోగా నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పాత సింగరాయకొండ పంచాయతీలోని నరశింహానగర్, అరుంధతికాలనీ, అంబేద్కర్ కాలనీ, బాలిరెడ్డి నగర్, పోతుల చెంచయ్య నగర్, మల్లిఖార్జుననగర్, గవదగట్లవారిపాలెం, తాతయ్యకాలనీ, శానంపూడి పంచాయతీ పటికనేనివారిపాలెంలో మంత్రి పర్యటించారు. ఓపికగా ప్రజల సమస్యలు తెలుసుకుని నోట్ చేసుకోవడంతోపాటు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, సర్పంచ్ వల్లూరి రాజ్యలక్ష్మి, బల్లెకూర బ్రహ్మయ్య, ఎంపీటీసీ ఝాన్సీ, ఆదిపోగు సుమతి, గాలి బుజ్జి, గాలి బాలాజి, చిమట శ్రీను, చిమట తాతయ్య, చల్లా బ్రహ్మారావు, చిమట సుబ్బారావు, మద్దసాని శ్రీహరి, పంతగాని నరశింహారావు, మాదాల నారాయణ, మాదాల శంకర్, రావినూతల అంకయ్య, కొల్లూరి సాయికోటి, చిమట సుధాకర్, మసనం వెంకట్రావు, షేక్ సలీంబాషా, దత్తు, రాము, భాగ్యమ్మ, షేక్ అహమ్మద్, బొట్టా కోటేశ్వరరావు, చిమట కోటేశ్వరరావు, దాసరి శేషయ్య, కొట్టే జాలయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన యువకులు

కొండపి మండలం వెన్నూరు గ్రామ యువకులు మేడిబోయిన శ్రీను, మెలిక వంశీ బాలిరెడ్డి నగర్‌లో మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో సింగరాయకొండ మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు మసనం వెంకట్రావు గారి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

జగనన్నది సంక్షేమ పాలన

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



మోటుపల్లిలో పర్యటిస్తున్న దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సంక్షేమ పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని మోటుపల్లిలో వెలసిన కోదండ రామస్వామి దేవాలయం మూడో వార్షికోత్సవ కార్యక్రమానికి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ సంక్షేమ పరిపాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎంను చేసుకోవాలన్నారు. మళ్లీ సీఎంగా జగనన్నను చేయాలని కోదండరామ స్వామిని ప్రార్థించారు. అనంతరం సద్గురు సుబ్బయ్య నాయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మోటుపల్లిలో పర్యటించి గ్రామస్తులను ఆప్యాయతతో పలకరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ వెంకట గురయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, నాయకులు వై నాగూర్‌యాదవ్, కటికల వెంకటరత్నం, టి.దేవసహాయం, రామన భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలు, నాగం పెద వెంకటయ్య, నాగం వెంకటేశ్వర్లు, మాదాసు నరసింహులు, కేశవులు, ముక్కు కృష్ణారెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, పల్లె నరేంద్ర, గుంటక శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1.47 లక్షలు



చైర్మన్, ఈవోలకు విరాళం అందజేస్తున్న దాతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,47,705 ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ సోమవారం తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.59,110 లడ్డుప్రసాదాల అమ్మకం ద్వారా రూ.25,070, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.60,525, ఇతర విరాళాలు రూ.3 వేలు ఆదాయం వచ్చినట్లు ఈఓ, చైర్మన్‌లు తెలిపారు. అన్నదానానికి విజయవాడకు చెందిన నాళి నందిని, తండ్రి బసవయ్యలు రు.17,100 అన్నదానానికి విరాళంగా అందజేశారన్నారు. కొమ్మినేని వెంకట్రావు, పాల్గొన్నారు.

సిద్ధం సభకు సంసిద్ధం కండి

- ప్రతి పంచాయతీ నుంచి భారీగా తరలిరావాలి
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



మాట్లాడుతున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ చేపట్టిన సిద్ధం కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనేందుకు సంసిద్ధులు కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సిద్ధం కార్యక్రమం విజయవంతంపై మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మార్చిన 3న ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్ల సమీపంలో జరిగే సిద్ధం మహాసభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు, గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు సమాయత్తం చేయాలన్నారు. సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి సుమారు 15 నుంచి 20 వేల మంది హాజరయ్యేలా పార్టీ నేతలు క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. నియోజకవర్గంలోని సుమారు 300 బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సిద్ధం సభల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశ, నిర్దేశం సూచించి వారిలో నూతనోత్సాహాన్ని నింపుతున్నట్లు వెల్లడించారు. రెట్టించిన ఉత్సాహంతో పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి జగనన్నను సీఎం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు మేలు

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. యువకుడు, విద్యావంతుడైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను గెలిపించుకునే మనంమంతా సంసిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, తమ్మినేని సుజాత, పులిశాంతి, సిద్దారెడ్డి, గురుప్రసాద్, యక్కంటి శ్రీను, శ్రీరాం సతీష్, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ఐక్యతగా పనిచేసి దద్దాల నారాయణను గెలిపించుకుని జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మరలా సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్ బాషా(బుజ్జీ), వైస్ చైర్మన్ మాణిక్యరావు, కటికల వెంకట రత్నం, మూలే గోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, చింతం శ్రీను, దాసరి మురళి, పెన్నా ఏడుకొండలు, రామనబోయిన శ్రీను, దేవకి రంగయ్య, నాగేంద్రా, సిరుప గోవర్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శిగా కృష్ణారావు, మన్సూర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తొలుత సిద్ధం సభ వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు.

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



హెచ్ఎంపాడులో సేవారత్న పొందిన వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ



పీసీపల్లిలో వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వలంటీర్లకు వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవారత్న, సేవామిత్ర అవార్డులు పొందిన వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సేవలు ఇంటి వద్దకే చేరవేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు వలంటీర్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. వలంటీర్లు ప్రజలకు చేరువై జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యే వరకు కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల రైతు మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఎంపీడీఓ కె.లలిత, ఏఓ క్రిష్టారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సర్పంచ్ సంఘ మండల అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, గృహసారథులు మద్ది తిరుపతయ్య, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జి.ఆదినారాయణరెడ్డి, రైతు సంఘ గ్రూపులు చైర్మన్ వెంకటేశ్వరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రజలకు సేవ చేయడం గొప్ప అదృష్టమని ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవారత్న, సేవామిత్రలకు ఎంపికై న వలంటీర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకు సీఎం జగన్ ఈ వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమణారెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పోలు జయరామిరెడ్డి, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, వై మోహన్‌రెడ్డి, కిరణ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

26 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన యూరాసి నాగేశ్వరరావు, కొటికల చెన్నయ్య, యూరాశి రమణయ్య, బత్తుల తిరుపతయ్య, బైర్ల లక్ష్మయ్య, యూరాశి బద్రి, గొట్టుముక్కల పిచ్చయ్య, గొట్టిముక్కల ఆదిలక్ష్మమ్మ, యూరాశి పద్మ, బైండ్ల సుగుణ, మేరమ్మ, మిట్ట ఆదిలక్ష్మి 26 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో సోమవారం చేరారు. వీరంతా ఇటీవల టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ సమక్ష్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎల్లాప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తిరిగి వైస్సార్ సీపీ సొంతగూటికి చేరిన వారంతా కలసికట్టుగా పనిచేసి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, మండల స్థాయి నాయకులు వై నాగూర్‌యాదవ్, టి.దేవసహాయం, కటికల వెంకటరత్నం, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, చెన్న కేశవులు, సైకం ఏడుకొండలు, మధు, బాలయ్య, జేమ్స్, నారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



బోడవాడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: అభివృద్ధి, సంక్షేమమే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని విజయపథంలో నడిపిస్తాయని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి అన్నారు. మండలంలోని బోడవాడ, అయ్యవారిపల్లె, అయ్యన్నకోట గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అందించిన ఏకైక సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. నాడు జన్మభూమి కమిటీల పేరుతో పేదల పథకాలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు కాజేశారన్నారు. లబ్ధి పొంది ఉంటేనే ఓటు వేయండని పిలుపునిచ్చిన దమ్మున్న ఏకైక సీఎం కూడా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. టీడీపీ నేత చంద్రబాబు తాను పరిపాలన కాలంలో లబ్ధి పొంది ఉంటే ఓటు వేయండని అడిగే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వారు ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోవిందు కొండారెడ్డి, పుల్లరెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి, దొడ్డా నాగభూషణం, చెంచయ్య, మొగుశల్లూరి మాల్యాద్రి, బుర్రెడ్డి తిరుపతిరెడ్డి, రేగుల గడ్డ నరసింహం, పోతినేని శ్రీహరి, దండిబోయిన ఆది నారాయణ, బుర్రెడ్డి వెంకటేష్, బొడ్డు క్రిష్ణయ్య పలువురు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు. సోమవారం తెల్లవారుజామున మండలంలోని వీఆర్‌కోట వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఇసును తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను వీఆర్ కోట వద్ద ఉన్న రైస్ మిల్లు వద్ద పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మంత్రి సురేష్‌కు పాస్టర్ల మద్దతు



మంత్రి సురేష్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్ల సంఘం నాయకులు

టంగుటూరు: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు పాస్టర్లంతా మద్దతు ఇస్తున్నట్లు కొండపి నియోజకవర్గ పాస్టర్ల కమిటీ ప్రతినిధులు కోటేశ్వరరావు, ఎం.అశోక్, రమేష్, సాంబశివరావు తెలిపారు. టంగుటూరులోని హోలీ బేతేలు ప్రార్థనా మందిరంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మద్దతుగా పాస్టర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మంత్రి ఆదిమూలపు సురేష్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతామని కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో సుమారు 150 మంది పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థికసాయం



ఆర్థికసాయం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: మండలంలోని అయ్యవారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు జడ మాలకొండయ్య కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా సోమవారం బాధితునికి వైద్యఖర్చుల నిమి త్తం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేసి పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించండి



రక్షణ చర్యలను వివరిస్తున్న సైంటిస్టు విజయభాస్కర్

సింగరాయకొండ(మర్రిపూడి): మామిడి పంటలో సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త డాక్టర్ విజయ భాస్కర్ తెలిపారు. సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో సోమవారం ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులు సస్యరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైంటిస్టు విజయభాస్కర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా మామిడి పూత ఒక నెల ఆలస్యమైందన్నారు. వాస్తవానికి జనవరి 15వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో పూత రావాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు కేవలం 25 శాతం తోటల్లో మాత్రమే పూత వచ్చిందన్నారు. ఈ ఏడాది దిగుబడి తగ్గి ధరలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మామిడి తోటలకు జూన్, జులై నెలలో ఎరువులు వేసుకోవాలని కాని చాలామంది రైతులు సెప్టెంబర్, అక్టోబర్‌లో ఎరువులు వేస్తారని, కానీ అది మంచి పద్ధతి కాదన్నారు. చెట్టు పూత దశ నుంచి కాయ దశకు వచ్చే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎం.శ్రీలక్ష్మి, ఎస్.వెంకటేశ్వర్లు, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, ఒంగోలు, కొత్తపట్నం ఉద్యానవన శాఖాధికారులు, టంగుటూరు, సింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి మామిడి రైతులు పాల్గొన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని డీజీపేట సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఎస్ మురళి తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.